# దాచిన ధనం

జి. సాంబశివరావు

ఒక రాజు ధనాన్ని, వస్తు నిచయాన్ని తనకు కావలసిన అవసరాలకంటే ఎక్కువగా ప్రోగు చేసుకొని, తనకు కొంచెం విశ్రాంతి చిక్కినతర్వాత అనుభవించవచ్చునని ఆలోచనలు చేశాడు. ధనం లేకపోతే సుఖం లేదు. సుఖం ఆనందానికి మార్గం. అందువల్ల ఆనందంగా జీవితాన్ని వెళ్లబుచ్చాలన్నా, సుఖాలను పొందాలన్నా, ధనం తప్పకుండ ఉండాలని ఆ రాజు మతం. ఈ డబ్బును జాగ్రత్తగా దాచుకోవాలి గాబట్టి, అందరు రాజులు కట్టేవిధంగానే అందమైన మేడలను నిర్మించుకుంటూ, అందులో ఎన్నో కిటుకులు, ఎన్నో ఘాయలు ఏర్పాటయ్యేలట్లు చూశాడు. ఆ తర్వాత దాన్ని కాచేందుకు భవన రక్షకులను, ద్వారరక్షకులను, సైన్యాన్ని నియమించాడు.



చిట్టి - బొట్టూ

ఒక రోజున ఆ రాజు తన వంటవాళ్లను పిలిచి, ఒక పెద్దవిందుకు మంచి, మంచి వంటకాలు అన్నీ తయారు చేయమని ఆజ్ఞాపించాడు. వాళ్లు విందుకు అంతా సిద్ధం చేశారు.

ఈ విందులో రాజు ఒక పెద్ద పీటమీద కూర్చున్నాడు. ఇటూ, అటూ చుట్టాలు పక్కాలు కూర్చున్నారు. రాజు వారితో ఇట్లా అన్నాడు: "నేను ఎట్లాగో ఇంత డబ్బు ప్రోగు చేశాను. ఇక ఇవ్వాళ్ల నుంచి దీన్ని అనుభవించడానికి ముహూర్తం పెట్టాను. అందుకే ఈ విందు. జీవితంలో ఇప్పుడు విశ్రాంతి చిక్కింది! హాయిగా ఈ ధనంతో సుఖాన్ని అనుభవిస్తూ గడిపేస్తాను!"

రాజు మాట ఇంకా పూర్తికాక ముందే కోట సింహద్వారాన్ని ఎవరో తట్టినట్లు అయింది. ఆ తట్టిన తట్టు మామూలుగా లేదు. రాజుగారి భవనం అంతా కదిలిపోయింది. రాజుగారి సింహాసనం వణికింది. రాజసేవకులు భయపడి, వచ్చింది ఎవరో చూద్దామని సింహద్వారం

ఆంధ్రపత్రిక

సచిత్ర వారపత్రిక

బాల బాలికా పాఠకులకు

# క్రొత్త సీరియల్

# స్కార్లెట్ పింపర్నల్

మూలం: బారనెస్ ఆర్జీ

అనువాదం: ము. వీరభద్రశాస్త్రి

"ఇక్కడ ఉన్నాడిడుగో" అనుకొని,
"అక్కడ ఉంటాడడుగో" అనుకొని,
ఎక్కడపడితే అక్కడ వెతికాం—
ఎవడా స్కార్లెట్ పింపర్నల్?

మబ్బుల్లోనుంచేమైనా ఊడిపడ్డాడా?
భూమిలోనుంచేమైనా పుట్టుకు వచ్చాడా??
మనిషా? భూతమా? ఈ స్కార్లెట్ పింపర్నల్!!

ఫ్రెంచి విప్లవకాలంలో విప్లవకారులవలన మరణశిక్ష విధింపబడిన ప్రభువులను మృత్యుముఖంనుంచి తప్పించటానికి దీక్షవహించి ఫ్రెంచి విప్లవనాయకసంఘంవారి కన్నుగప్పి, భయసంభ్రమాశ్చర్యాలలో ముంచిన సాహసిక యువకుని అద్భుతగాథ

బారనెస్ ఆర్జీ రచించిన ఈ సుప్రసిద్ధ ఆంగ్ల నవల అనువాదాన్ని పైవారంనుంచి మా పాఠకులకు సీరియల్‌గా అందజెయ్యగలుగుతున్నందుకు సంతోషిస్తున్నాము అడుగడుగునా అద్భుతంకొలిపే ఈ సీరియల్ నవలను మా పాఠకులు తప్పక అభిమానిస్తారని ఆశిస్తాము

—సంపాదకుడు

తెరిచారు అక్కడవారికి ఒక బిచ్చగాడు కన్పించాడు

## 2

ఆ వచ్చింది బిచ్చగాడానో, తోంది కాదో తెలియదు కాని వాడు కట్టుకున్న బట్టలన్నీ చిరిగిఉన్నాయి కంఠంనుంచి ఒక జోలీ వేళ్ళాడు

రాజుగారి సేవకులు వాణ్ణిచూచి గుండె నిబ్బరం చేసుకున్నారు చేసుకొని "ఒరేయ్ ఫో! ఇక్కడ నీకు తేరగా తిండిపెట్టేవాళ్లు ఎవ్వరు

లేరు. ఇట్లాగుటరా, రాజుగారి యింటికి బిచ్చానికివచ్చేది? అదీకాక ఇదేం వేళ అని వచ్చావు? అయినా ఉండు, రాజుగారి భోజనం అవుతోంది, తిన్న తర్వాత మిగిలింది ఏమన్నా ఉంటే పెడతాం" అన్నారు.

వాడు అదంతా వినిపించుకోకుండా "అరే! అబ్బాయిలు! మీ రాజుదగ్గరకు వెళ్ళి నేను వచ్చానని చెప్పి, బయిటికి రమ్మనండి. ఆయనతో నాకు జరూరు పనిఉంది" అన్నాడు.

"ఓరి! వెధవా! తిరిపెం ఎత్తితేనే గాని పొట్టగడవదు! రాజుగారినే నీ దగ్గరకు రమ్మంటావుటరా! నీకు పిచ్చిఅల్లే ఉంది."

బిచ్చగాడు సేవకులవంక అదో విధంగా చూచి ఇట్లా అన్నాడు: "ఒరే! అబ్బాయిలూ! నేనెవణ్ణయితే మీకెందుకు? మీ రాజుదగ్గరకు వెళ్ళండి. నేను రమ్మన్నానని చెప్పండి."

వాడి ఈ ధీమాను రాజుగారి సేవకులు భరించలేక పోయినారు. వాళ్లకు కోపం వచ్చింది. "వీడికి ఒక్క పిచ్చేకాదు, మదంగూడా ఉంది. వదులుద్దాం రండి" అనుకుంటూ కత్తులు, కటారులు దూసి వాడిమీదకు దూకబోయారు. కాని వాడు వీరిని అట్లా దూకనియ్యలేదు. ఈ దూకుదామన్న ఆలోచన వారికి వచ్చి రాకముందే, కళ్లు ఎఱ్ఱజేసి, కంఠం పెద్దదిజేసి "ఆగండి" అని గదమాయించాడు. ఆ కంఠం అదేం కఠం! ఆ కళ్లు అవేం కళ్లు!! వాళ్ళకు భయంవేసింది. అప్పుడు వాడు "సరే!! ఇప్పుడు లోపలకు వెళ్ళి మీ రాజుకు నేను వచ్చానని చెప్పండి" అన్నాడు. వాళ్లు కుక్కిన పేనుల్లాగా లోపలకు వెళ్లారు.

రాజగారు బంధువులతో కబుర్లు కొడుతూ భోజనం చేస్తున్నాడు. ఆ కబుర్లలో ఆయనకు ఈ కోట కదలడం, సింహాసనం అదరడం ఏమీ కన్పించలేదు. ఇంతలో సేవకులు వచ్చారు. "మహారాజా! ఎవరో బిక్షగాడు వచ్చి, వాకిట్లో నిలబడి మిమ్మల్ని రమ్మంటున్నాడు. మీరు వస్తేనేగాని కదలట్ట" అని విన్నవించారు. రాజు ఉగ్రుడైనాడు. "ఎవడురా వాడు! నాలుగు తన్ని పంపించండి." అని పురమాయించాడు. సేవకులు రాజు సన్నిధానంనుంచి బయటికి వచ్చి, మరి కొంతమంది సేవకులను వెంటపెట్టుకొని సింహద్వారందగ్గరకు బయలుదేరారు. వీళ్లు ఈ బయలుదేరేలోపలే ఆ మనిషి ఇంకోసారి తలుపుతట్టాడు.

ఇది మరీ భయంకరంగా ఉంది. కోట అంతా ఒక్కసారిగా దద్దరిల్లిపోయింది. రాజుగారి భవనంలో ఎక్కడి సామాను అక్కడ తల్లక్రిందులయింది. సేవకులు అదిరిపోయారు. కాని రాజుగారు చెప్పిన పని చేయక తప్పదాయెను. ఆ సేవకులంతా ఒక్క ఉమ్మడిగా బయలుదేరివచ్చి ఆ బిక్షగాడిమీద పడబోయారు. వాడు భయంకరంగా మళ్లీ ఒక్క ఉరుము ఉరిమాడు. సేవకులంతా నిశ్చేష్టులయి నిలబడ్డారు. అప్పుడు ఆ బిక్షగాడు అన్నాడు: "ఒరే! అబ్బాయిలు! మీ రాజుకి, మీకూ కళ్లు కనిపించడంలేదు. ఆ కళ్లు తెరుస్తా. మీ రాజుదగ్గరకు వెళ్లండి. నా మాటలుగా ఇట్లా చెప్పండి. ఈ వచ్చిన వాడు మృత్యుదేవత. మిమ్మల్ని రమ్మంటున్నాడు అనండి. ఇక వెళ్లండి."

ఆ వచ్చినవాడు తాను మృత్యుదేవతనని చెప్పగానే రాజుగారి సేవకుల ప్రాణాలు పైనే ఎగిరిపోయినాయి. వాళ్లు వెంటనే రాజుదగ్గరకు పరుగెత్తారు.

"మహారాజా! ఆ వచ్చినవాడు మృత్యుదేవత ట! మిమ్మల్ని వచ్చెయ్యమంటున్నాడు. ఇప్పుడు మరి ఏమి సెలవు?"

సేవకులు ఈమాటలు వణికిపోతూ చెప్పారు.

"అట్లాగా! మృత్యుదేవత వచ్చాడేం! సరే! నన్ను వదిలిపెట్టి నా బదులు ఇంకోణ్ణి తీసుకువెళ్ళమని చెప్పండి."

రాజు ఈ మాటలు మహా తాపీగా అన్నాడు.

రాజు సేవకులకు ఇప్పుడు మహా కష్టం ఏర్పడింది. అక్కడేమో మృత్యుదేవత. ఏమి చెప్పినాఉరుముతాడు. ఇక్కడేమో రాజు తన డబ్బునుగూర్చి గొప్పలు చెప్పుకుంటూ చుట్టాలతో కూర్చుని తాపీగా ఇట్లా పురమాయిస్తూ ఉంటాడు. ముందుకుపోతే గొయ్యి, వెనక్కిపోతే నుయ్యి. వాళ్లు రాజుగారు చెప్పిన మాటలను మృత్యువుకు చెప్పారు.

మృత్యుదేవతకు కోపం వచ్చింది. "మీ రాజు వట్టి మందమతిలాగా ఉన్నాడే. నేను తన కోసం వస్తే ఇంకొకళ్లను ఎట్లా తీసుకుపోతాను? రాజునే తీసుకుపోతాను. మీరు వెళ్లి మీ రాజుకు చెప్పండి."

సేవకులు మళ్లీ రాజుదగ్గరకు వచ్చారు. "మహారాజా! ఆ

మృత్యువు మిమ్మల్నేగాని ఇంకో నను తీసుకువెళ్లట్ట. ఆమాట చెప్పమన్నాడు" అని రాజుతో చెప్పారు.

రాజు వాళ్లమీద కస్సుమని లేచాడు. "ఇంత డబ్బు, ఇంత సంపద ప్రోగుచేశానుగదా! దీన్ని అనుభవించ నియ్యకుండా ఎట్లా తీసుకుపోతాడురా ఈ మృత్యువు నన్ను? పొండి! నేను రానన్నానని చెప్పండి" అంటూ వాళ్లను అన్నినంత పని చేశాడు.

సేవకులు మళ్లీ మృత్యుదేవత ఉంచున్న చోటికి వచ్చారు. ఆ దేవత అట్లాగే అక్కడే కదలకుండా స్థాణువులాగా భయంకరంగా ఉంచున్నాడు. వాళ్లు రాగానే 'మీ రాజు ఏమన్నాడు?' అని అడిగాడు. వాళ్లు రాజు అన్నమాట లన్నీ చెప్పారు.

అప్పుడు మృత్యుదేవత అన్నాడు: "ఈ రాజు నేను అనుకున్న దానికంటే మందమతి. ఇవ్వాళ్ల చావవలసిఉండగా చావనంటాడేమి! నేనే వస్తున్నాను లోపలికి పదండి. అక్కడినుంచి, అట్లాగే తీసుకుపోతాను."

సేవకులు వెనుకరాగా, మృత్యుదేవత రాజుదగ్గరకు బయలుదేరాడు. అప్పుడుగూడా రాజు చుట్టాలను కూర్చోపెట్టుకొని డబ్బ సొదా, సుఖసంపదల సొదా, చెబుతున్నాడు. మధ్య మధ్య మృత్యుదేవతను తిడుతూ "ఈ డబ్బంతా ప్రోగుచేశాను; అనుభవించకుండా చావమంటే ఎట్లా చస్తాను?" అని గునుస్తున్నాడు. ఇంతట్లో ముందు మృత్యుదేవత, వెనుక రాజుగారి సేవకులు చక్కా వచ్చారు.

రాజు ఆ వచ్చిన మనిషిని ఎగాదిగా చూసి, సేవకులను సంబోధించి "వీ డెవడు" అన్నాడు. వాళ్ళకు ఏమి చెప్పడానికి భయం వేసింది. అప్పుడు మృత్యుదేవత అన్నాడు: "ఇక ఈ సేవకులలో ఎవ్వరితోను నువ్వు మాట్లాడక్కరలేదు. నే నెవరినని వాళ్లను అడుగుతావేమి! మృత్యువు నెత్తిమీదకు వచ్చి, కొట్టబోతున్నా, ధనం యొక్క మదంచేత నీకు అర్థం కాకుండా ఉంది. నేను మృత్యుదేవతని; నిన్ను ఈ ధనాన్నుంచి, ఈ సిరినుంచి, ఈ సంపదనుంచి, ఈ చుట్టాలనుంచి, ఈ పక్కాలనుంచి, ఈ సుఖాలనుంచి, ఆనందాలనుంచి, దూరంచేసి వెయ్యడానికి వచ్చాను. నువ్వు ఇంతకాలం వీటిని ప్రోగు చెయ్యలేక చచ్చిపోయావు. ఇప్పుడు కాలం సమీపించి, ప్రోగు చేసి చచ్చిపోతున్నావు. తెలిసిందా!"

రాజుకు ఇప్పుడు నిజంగా భయంవేసింది. చుట్టాలవంక సేవకులవంకా చూచాడు. చివరికి మృత్యుదేవత ముఖం వంక చూచాడు. చుట్టాలు తాము ఏమీ చేయలేమన్నట్లు చూస్తున్నట్లు రాజుకు తోచింది. సేవకులు నువ్వు కాకపోతే, ఇంకోరాజు అంటున్నట్లు తోచింది. మృత్యువు తన్ను తీసుకుపోకుండా విడిచిపోడని తోచింది. అప్పుడు అతనికి దుఃఖం ముంచుకువచ్చింది. ఇంత డబ్బు ఉండి ఇదేమి చేస్తుంది? రాజు గోలుగోలున ఏడ్చాడు. "ఛీ! పాడు డబ్బు. దీనికోసం నానా అవస్థలుపడ్డాను. చివరికి ఇది నన్ను మోసం చేస్తున్నది. మృత్యువు వస్తే, అడ్డం రాకుండాఉంది. బ్రతికినంతకాలం తనమీదే నా మనస్సు లగ్నం అయిఉండేట్లు చేసుకొని, ఇప్పుడు ఏడిపిస్తోంది. ఈ డబ్బుతో లాభం పొందుదాంగదా అని ఎన్నో గాలిమేడలు కట్టాను. అన్నీ ఇప్పుడు ఒక్క దెబ్బతో కూలిపోయినాయి. ఈడబ్బునుఎందుకుసంపాయించానా అని బాధగాఉంది. దీన్నంతా యీ విరోధులపాలబెట్టి వెళ్లవలసిందే గదా!"

రాజు వాపోవడం చూచి మృత్యుదేవత వికటంగా నవ్వాడు. రాజు చెవులకు అది భయంకరంగా ఉంది. అప్పుడు మృత్యువు రాజుతో అన్నాడు: "రాజా! నువ్వు ఏమిటో పిచ్చిమాటలు మాట్లాడుతున్నావు. ఆ పిచ్చితో డబ్బును తిడుతున్నావు. ఆ డబ్బును అడుగు, అది నిన్నేమంటుందో చూద్దాం."

రాజుకు డబ్బు మాట్లాడుతుందాఅనిపించింది. "మాట్లాడుతుందంటావా?" అని ఆత్రంగా మృత్యువును అడిగాడు. "ఆ! ఇవ్వాళ్ల నీకోసం మాట్లాడుతుంది. అది ఏమి చెబుతుందో విందాం" అన్నాడు మృత్యువు.

రాజు, మృత్యువు, రాజు సేవకులు అంతా రాజు డబ్బును దాచి ఉంచిన కొట్టుల్లోకి వెళ్లారు. ఆ కొట్టులు చీకటిగా ఉన్నాయి. గాలి లేదు. కిటికీలు లేవు. మనిషిని గనుక, అక్కడ ఒక్కరోజు ఉంచితే, చచ్చేటట్లుగా ఉన్నాయి. తలుపులు తాళాలు వేసిఉన్నాయి రాజు ఎప్పుడూ తాళం చేతులను బొడ్డులో కట్టుకుంటాడుగాని, ఇంకో చోట పెట్టడు. వాటిని అప్పుడు బయటికి తీసి, తలుపులు తెరిచాడు. అక్కడ బయట కంటె చీకటిగా ఉంది.

రాజు లోపలకు వెడదామను

కుంటుండగా లోపలినుంచి "ఆగు" అని వినిపించింది. రాజు హడిలిపోయినాడు. ఆగిపోయాడు. అప్పుడు మృత్యువు రాజును "ఆ డబ్బు మాట్లాడుతోంది విను" మన్నాడు. లోపల డబ్బు గలగల్లాడింది. ఆ గలగల్లాడటంగూడా మృత్యువు నవ్వులాగా వికటంగా ఉంది. రాజు "వెధవ మ్రోత" అంటూ కసురుకున్నాడు. "ఆ! వెధవ మ్రోత! అట్లాగే అనిపిస్తుంది." అని లోపలనుంచి మాటలు రాజుకు వినిపించాయి. "ఇందాక నువ్వు నన్ను మృత్యువుముందు తిట్టిపోశావు. అది నాకు వినిపించదు అనుకున్నావు. ప్రాణం ఉంటేనేగా విన్పించేది; లేకపోతే విన్పించదని నీ భావం. నీ భావమే కాదు; నీవంటి మనుష్యుల అందరి భావం అదే. అందువల్ల తమ చేత కాని తనాన్ని నామీద పెట్టి తిడతారు." డబ్బు ఇట్లా మాట్లాడ్డం చూచి రాజు దద్దరిల్లిపోయాడు. నేలమీద కాలివేళ్లతో గీతలు గీస్తూ నుంచున్నాడు. అట్లా కొంచెంసేపు గీసి, తల పంకించి "అయితే ఏమంటావు?" అని ప్రశ్నించాడు.

ఆ ప్రశ్న విని, డబ్బు కోపంగా గలగల్లాడిపోయింది. "ఏమంటానా? నిన్ను నువ్వు తిట్టుకోమంటాను. చచ్చి నువ్వు మట్టైపోతావు. నేనూ చివరికి మట్టైపోతా. నువ్వు పుట్టిందిగూడా మట్టిలోంచే; నేనూ మట్టిలోనే పుట్టా. భగవంతుడు నువ్వు రాజువి కాబట్టి నన్ను ఇంతకీ నీ చేతిలోపెట్టాడు. నువ్వేం చేశావు? నన్ను ఈ గదుల్లో, ఈ గదుల్లోవున్న ఖోషాణాల్లో బంధించావు. రాజువి గాబట్టి జనానికి మంచిపనులు చేస్తావని దేవుడు నన్ను నీకు ఇచ్చాడు. ఆర్తులకు సహాయం చేస్తావని, రోగులకు ఔషధాలు చేకూరుస్తావని, అర్థులకు దానం చేస్తావని ఇచ్చాడు."

డబ్బు అన్న ఈ మాటలువిని, రాజు వెటకారంగా "ఇంకా ఎందుకు ఇచ్చాడు?" అన్నాడు. డబ్బు ఇట్లా సమాధానం చెప్పింది. "ఇంకా ఎందుకు ఇచ్చాడంటావా? దేవాలయాలు కట్టిస్తావని, ఆస్పత్రులు పెట్టిస్తావని, వంతెనలు కట్టి రోడ్లు వెయ్యిస్తావని, కాలవలు త్రవ్విస్తావని, ఇట్లా ప్రజలకు మేలు చేస్తూ, పుణ్యం సంపాయించుకుంటావని ఇచ్చాడు. కాని నువ్వు అట్లా చెయ్యక నన్ను ఈ కొఠీలలో బంధించి అట్టి పెట్టావు. నీ కోర్కెలు, నీ షోకులు, ఏమన్నా ఉంటే, వాటికోసం ఖర్చుపెట్టావు. అట్లా ఖర్చుపెట్టుకుంటూ గూడా కృతఘ్నుడిలాగా మాట్లాడావు. నన్ను పాడుచేసి, నువ్వు పాడైనావు. ఇప్పుడు మృత్యువు వస్తే, ఏడుస్తూ నన్నుగూడా కోపం చేస్తున్నావు. ఇందులో నా తప్పేమన్నా ఉన్నదంటావా?"

ఈ ప్రశ్న విని రాజుకు నడుం విరిగినట్లయింది. నుంచున్నవాడు, నుంచున్నట్టు కూలబడ్డాడు. ఇందాకటి గలగలలు అన్నీ తగ్గిపోయినాయి. "ముందే మంచి పనులు చేస్తే ఎంత బాగుండేది?" అని ఇప్పుడు రాజు ఆలోచనలు చేశాడు. "ఏమయ్యా! రాజా! ఏమిటి ఆలోచిస్తున్నావు?" అని మృత్యువు ప్రశ్నించాడు. ఆ ఆలోచనలలో ఆ రాజుకు మెలకువ వచ్చింది. "మంచిపనులు చేద్దామని ఆలోచిస్తున్నాను" అని రాజు మృత్యుకు సమాధానం ఇచ్చాడు. "ఇక ఈ జన్మకు లేదు" అంటూ మృత్యువు రాజు ప్రాణాలను లాగివేసుకొని, మాయం అయిపోయినాడు. కూర్చున్న రాజు శవమై క్రిందికి దిగజారాడు.

[అరేబియా రాత్రుల కథలలో ఒకకథను అనుసరించి]. ★


ప్రఖ్యాత ఫ్రెంచి నవలాకారుడు

విక్టర్ హ్యూగో రచించిన

★ ఘంటారావం ★

నవలకు పుస్తకరూపంలో తెనుగు అనువాదం

అనువాదకులు సూరంపూడి సీతారామ్

వెల రు 1-8-0 పోస్టుఖర్చులు ప్రత్యేకము

ఆంధ్ర గ్రంథమాల,

మదరాసు-1.